నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

బుధవారం | 14 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10


## నేడు మేడారంలో మండ మేలిగే పండుగ

మహా జాతరకు అంకురార్పణ

భారీగా ఏర్పాట్లు

చేసిన అధికారులు

వచ్చే బుధవారం

మహా ఘట్టం ప్రారంభం

లక్షలాదిగా

తరలి రానున్న భక్తులు

7 లో





కుంగిపోయిన పిల్లర్లను చూపిస్తున్న సిఎం రేవంత్



# తప్పుచేసి.... తప్పించుకోలేరు..

దేశంలోనే

కాళేశ్వరం ప్రాజెక్టు

పెద్ద కుంభకోణం

కేసీఆర్ కోటి ఎకరాలకు

నీళ్లు ఇచ్చామనడం

పచ్చి అబద్ధం

లక్ష కోట్లు ఖర్చు చేసి

కనీసం లక్ష ఎకరాలకు

నీళ్లు ఇవ్వలేదు

రూ.94 వేల కోట్లు ఖర్చు చేసి నీళ్లు ఇచ్చింది

98, 570 ఎకరాలకు మాత్రమే

కేవలం కరెంటు బిల్లులే ప్రతీ ఏటా

రూ.10, 500 కోట్లు ఖర్చవుతోంది

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే నల్గొండ సభ

మేడిగడ్డ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కుంగిన బ్యారేజ్ పిల్లర్లను పరిశీలించిన మంత్రుల బృందం

ఇరిగేషన్ విజిలెన్స్ అధికారులతో పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ మహదేవపూర్, మేజర్ న్యూస్: ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి తప్పు చేసిన వారు తప్పించుకోలేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, దన సరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు ఎమ్మెల్యేల బృందం హైదరాబాద్ నుండి బస్సుల్లో మిగతా 2లో..

## గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలి

జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు

ప్రమాద ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,

స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



2 లో

## తెలంగాణలో డబుల్ డిజిట్ సాధిస్తాం

కాళేశ్వరం దర్యాప్తుకు సిబిఐ సిద్ధం

ఉత్తర కుమారుడి మాటలు తప్ప కాంగ్రెస్ చేతలు లేవు

మేడిగడ్డ డ్యామేజి వ్యవహారాన్ని

పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకుంటున్న కాంగ్రెస్

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

సీబీఐ దర్యాప్తును ఎందుకు కోరడం లేదు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినా

ఆ ఓటు మూసి నదిలో వేసినట్టే



అసెంబ్లీకి వెళ్లని కేసీఆర్

నల్గొండ బహిరంగ సభకు వెళ్లుతున్నారు

బీఆర్ఎస్‌ను ప్రజలు పట్టించుకోరు

మోదీ గెలుపును ఎవరు ఆపలేరు

బీజేపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి , ఫిబ్రవరి 13 , మేజర్ న్యూస్ : తెలంగాణలో డబుల్ డిజిట్లో ఎంపి స్థానాలను గెలువబోతున్నామని బీజేపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి . కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ లో నిర్వహించిన ప్రెస్‌మీట్లో మిగతా 2లో..

# తప్పుచేసి... తప్పించుకోలేరు...

మొదటి పేజీ తరువాయి..

నేరుగా మేడిగడ్డకు చేరుకున్నారు. మధ్యాహ్నం3.40 నిమిషాలకు మంత్రుల బృందం మేడిగడ్డకు చేరుకొని నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ లో కుంగిన పిల్లర్లను పరిశీలించారు. అనంతరం మేడిగడ్డ ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మొదట ఇరిగేషన్, విజిలెన్స్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద కుంభకోణమని కేసీఆర్ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధమని తేలిందని లక్ష కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు రూ.94 వేల కోట్లు ఖర్చు చేసి నీళ్లు ఇచ్చింది 98, 570 ఎకరాలకు మాత్రమేనని.కేవలం కరెంటు బిల్లులే ప్రతీ ఏటా రూ.10, 500 కోట్లు ఖర్చవుతోంద నిప్రజలను తప్పుదోవ





పట్టించేందుకే నల్గొండ సభ పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ విమర్శించారు. ప్రతీ ఏటా బ్యాంకు రుణాలు, ఇతరత్రా చెల్లింపులకు రూ.25వేల కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ ప్రాజెక్టు మొత్తం పూర్తి కావడానికి దాదాపు రూ.2లక్షల కోట్లు ఖర్చవుతుందని ఇప్పటి వరకు అబద్ధపు ప్రచారాలతో కేసీఆర్ కాలం గడిపారని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 2020లోనే ఈ బ్యారేజీకి ముప్పు ఉందని అధికారులు ఎల్ అండ్ టీ కి లేఖ రాశారని సమస్యను పరిష్కరించకుండా ముందుకు వెళ్లడం వల్లే బ్యారేజీకి ఈ పరిస్థితి తలెత్తిందని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ను ఒకే రకమైన టెక్నాలజీతో నిర్మించారని మూడు బ్యారేజీల్లో ఎక్కడా నీళ్లు లేవని నీళ్లు నింపితే కానీ భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాబోతున్నాయో తెలియని



పరిస్థితి ఉందని ఎన్నికల ముందు ఇష్యూ అవుతుందనే ఈ బ్యారేజీల్లో నీళ్లు లేకుండా చేశారని మేడిగడ్డ ప్రాజెక్టులో జరిగిన అవినీతిని ప్రజల ముందు పెట్టేందుకే మీడియా సమక్షంలో పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో నిపుణులతో చర్చించి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డబుల్ డిజిట్ సాధిస్తాం

మొదటి పేజీ తరువాయి..

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కాళేశ్వరం పై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన ట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు అక్రమాలు, అవినీతికి పాల్పడిన గత సీఎం కేసీఆర్ సీబీఐ దర్యాప్తు కు ముందుకు రాలేని చెప్పారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. డ్యామ్ కు సంబంధించిన నాణ్యత, ప్లానింగ్ , డిజైనింగ్ , ఎగ్జిక్యూషన్ , అక్రమాలను బయట పెట్టడానికి విజిలెన్స్‌కు సామర్థ్యం ఉండదని , బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాము వివరాలు కోరితే మా దగ్గర లేవు అని కొన్నే ఇచ్చిందన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21 మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని వార్తలు రాగానే వెంటనే అక్టోబర్ 22 న కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాసినట్లు పేర్కొన్నారు. గతేడాది నవంబర్ 1న డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఒక ప్రాథమిక నివేదిక తయారు చేసి రాష్ట్రానికి పంపిందని ప్రాజెక్ట్ సర్వే , ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం అన్నిలో పభూయిష్టంగా ఉన్నాయని వెల్లడించిందని తెలిపారు. ప్రమాదకర పరిస్థితిలో డ్యామ్ ఉన్నదని నీటిని ఖాళీ చేయాలని డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించిందన్నారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన తరువాత మేము నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాశామని చెప్పారు. ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభు త్వానికి కూడా మేము లేఖలు రాసిన ఎలాంటి స్పందన లేదన్నారు. ఉత్తర కుమారిడి మాటలు తప్ప కాంగ్రెస్ లో చేతలు లేవని ఎద్దేవ చేశారు. ఉత్తర కుమారిడి మాటలు తప్ప కాంగ్రెస్ చేతలు లేవన్నారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ వివరాలు అడిగితే రాష్ట్ర ప్రభుత్వం వివరాలు ఇవ్వడం లేదని సందర్శనకు వస్తామంటే కూడా రాష్ట్ర సర్కార్ అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. మేడిగడ్డ ప్రమాదంలో ఉందని తెలిసినా రెండునెలల సమయం రాష్ట్ర ప్రభుత్వం వృధా చేసిందని పేర్కొన్నారు. విజిలెన్స్ దర్యాప్తు అంటున్న రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ ఏం చేయగలదో సీఎం రేవంత్రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ డ్యామేజి వ్యవహారాన్ని పొలిటికల్ మైలేజ్ కోసం కాంగ్రెస్ వాడుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ బంద్ పెట్టి మేడిగడ్డకు ఎందుకు వెళ్లుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇంతకు ముందు మంత్రులు చూశారు, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కూడా చూశారని ఇప్పుడు మళ్లీ ఎందుకు వెళ్లుతున్నారో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ లపై పెత్తనం చెలాయిస్తుందని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని నాగార్జున సాగర్ డ్యామ్ పై ఏపీ పోలీసులు చేరి ముళ్ల కంచెలు వేసి తుపాకులతో ఆంధ్రా పోలీసులు ఉంటే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. 2014 చట్టం ప్రకారం ట్రిబ్యునల్ సమక్షంలోనే ప్రాజెక్ట్ ల సమస్య పరిష్కారం కావాలన్నారు. కృష్ణా జలాల విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేయడం లేదన్నారు. ఆంధ్రా రాష్ట్రం పోలీసులను పెట్టి బలవంతంగా నీళ్లు తీసుకు పోతే ఏం చేయాలో ఇప్పటి వరకు యాక్షన్ ప్లాన్ ఏంటో రాష్ట్ర ప్రభుత్వం చెప్పలేదన్నారు. కేంద్రంపై నిందలు వేస్తూ ప్రాంతీయ విధ్వేషాలు రెచ్చగొట్టాలని కేసీఆర్ నల్గొండ సభ పెట్టారని రెచ్చ గొట్టే వ్యాఖ్య లను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఎవరు ఎన్ని డ్రామాలు చేసినా దేశానికి ప్రధానిగా మోదీనే ఉండాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నా , బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినా ఆ ఓటు మూసీ నదిలో వేసినట్లే అని కిషన్ రెడ్డి అన్నారు. దేశంలో బలమైన సమర్థమైన నాయ కత్వం ఒక్క బిజేపి మాత్రమే ఇవ్వగలుగుతుందని నరేంద్ర మోదీ మాత్రమే ఇవ్వగలుగుతారని చెప్పారు. దేశంలో ప్రజలు సొమ్ము తిన్న వారిని ఎవరినీ మోదీ ప్రభుత్వం వదలలేదని, వదలబోదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సమావేశంలో బిజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , బిజేపి జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలి

తాడువాయి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి దనసరి అనసూయ సీతక్క, గిరిజన సౌక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి మేడారం హరిత హోటల్ లో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరకు వివిధ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రమాద స్థలాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుద్యం, త్రాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.స్టాళ్ళ వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంస్క ృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, ఫ్లడ్ లైట్లు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. క్షౌరశాలలో క్షురకులు భక్తుల నుండి అధిక మొత్తం వసూలు చేయకుండా ఒకే మొత్తంను నిర్ణయించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. వనదేవతలను దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గిరిజన సౌక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్ మాట్లాడుతూ మేడారం జాతర లో జంపన్న వాగు , చిలకల గుట్ట, అమ్మవార్ల గద్దెల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర విధులు నిర్వర్తించే సిబ్బంది ఎవరికి కేటాయించిన స్థానాలలో మాత్రమే విధులు నిర్వహించేలా సెక్టోరల్ , జోనల్ అధికారులు చూడాలని భక్తులు అమ్మవార్లను దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉద్దేశ్యంతో తోనే ప్రభుత్వం 105 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ప్రతిష్ట గిరిజన సాంప్రదాయాలకు భంగం కలగకుండా జాతర నిర్వహించడానికి ప్రతి ఒక్క అధికారి సహకరించాలని అన్నారు. జాతరలో విధులు నిర్వర్తించే కార్మికులకు



విధులు నిర్వహించే చోటే వసతి భోజన సదుపాయం కల్పించాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ జాతరలో సంబంధిత శాఖల ప్రోటోకాల్ అధికారులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా ఎస్పీకి కొరారు.జాతర పరిసర గ్రామాలలోని మూగజీవాలకు ఎలాంటి హాని కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చుట్టుపక్కల గ్రామాలలోని పశువులకు వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ పూర్తి చేయడం జరిగిందని వాటికోసం ప్రత్యేకంగా ఆరు క్యాంపులు ఏర్పాటు చేశామని,జంపన్న వాగు లోతట్టు ప్రాంతాలలో ప్రాణ నష్టం జరగకుండా ఉండటానికి గజ ఈతగాలను ఏర్పాటు చేశామని అన్నారు. అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో వెళ్లే భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ జాతరలో వైద్య సేవలు అందించడం కోసం 40 బైక్ అంబులెన్స్ ల ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి




## సీఈవో రమాదేవి

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 13,మేజర్ న్యూస్ (సూర్య):జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పది పరీక్షల సన్నద్ధతకై అవగాహన కార్యక్రమంపర్వతగిరి పాఠశాల నందు మంగళవారం నిర్వహించారు,ఈ ఒకరోజు మోటివేషన్‌క్లాస్ నకు ఐదు పాఠశాలల నుంచి పదవ తరగతి విద్యార్థులు 74 మంది హాజరు కావడం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములుఅధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగాహాజరైన జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, విద్యాశాఖ అధికారి పి రామారావు,సీఈవో రమాదేవి.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే మార్చిలో జరిగే ఎస్ఎస్సి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని, అందరూ ఇష్టపడి చదవాలని,జీవితంలో ఏ రంగంలో విజయం సాధించాలన్న విద్య ఒక్కటే పునాదని,అది పదవ తరగతి ముఖ్యమని ఈ ఇన్వెంటరీ ప్రతిభను చాటుతే జీవితంలో బంగారు బాటలు వేసుకోవడానికి పునాది రాయిలా ఉంటదని,అందువలన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ 36 రోజులు టీవీ లాంటివి చూడకుండా ఉండాలని,తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ రాబోయే పరీక్షల్లో జిల్లా టాప్ టెన్ లో ఉండాలని దీనికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అందించిన అభ్యాస దీపికలను మరియు జిల్లా కలెక్టర్ చొరవతోలాంగ్వేజ్ సంబంధించిన మెటీరియల్ను జిల్లా నుంచి అందించడం జరిగినదని, మనకు తక్కువ రోజులు ఉన్నందున ఇప్పటికి కూడా స్లో లెరన్నర్ ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే ప్రతి పాఠశాలలో 100% రిజల్ట్ వస్తుందని ఈసారి తప్పకుండా 10/10 జీపీఏలు ఎక్కువగా సాధించడానికి ప్రధాన ఉపాధ్యాయులు సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మరొక అతిథి ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పదిలో మంచి ఫలితాల కోసం అందరు కృషి చేయాలని ,విషయన్నిపులుగా తెలుగులో తెలుగును తండా హరీష్, 2మ్యాథమెటిక్స్‌ను తండ సదానందం,ఇంగ్లీష్ ను జి శ్రీనివాస్,హిందీని వానిదేవి,బయో సైన్స్ నుండి హుస్సేన్,ఫిజికల్ సైన్స్ ను రవికుమార్,సోషల్ సబ్జెక్టును జిహెచ్ఎంపి వీరయ్య.ఈ కార్యక్రమంలో పర్వతగిరి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రవి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకట్ రెడ్డి శ్రీనివాస్ ప్రసాద్ రావు వివిధ పాఠశాల సంబంధించి ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# గిరిజన రైతును కాటు వేసిన కొండచిలువ...!

## కొండచిలువను హతమార్చిన గిరిజన రైతు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గిరిజన రైతును కొండచిలువ కాటు వేసిన సంఘటన మండలంలోని భోజేర్వు గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా పొనుగోడు గ్రామంలోని రాములు తండా శివారు ఫూల్ సింగ్ తండాకు చెందిన బోడ ఈరు అనే గిరిజన రైతు భోజేర్వు గ్రామానికి చెందిన బండి గంగ రాములు వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట వేసి సాగు చేస్తున్నాడు. మంగళవారం ఉదయం మొక్కజొన్నకు సాగునీరు పెడుతుండగా కొండచిలువ ప్రమాదవశాత్తు బోడ ఈరును కాటు వేసింది. దీంతో గమనించిన అతను కొండచిలువను హతమార్చాడు. అనంతరం స్థానికులకు సమాచారం అందించగా అతన్ని చికిత్స నిమిత్తం గూడూరు ఆసుపత్రికి తరలించారు. గూడూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి చేరుకున్నట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు

# వేతనాలు పెంచాలి

### ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త , గ్రామీణ బంద్‌ను జయప్రద చేయండి

### సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు



ఇనుగుర్తి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంగడి ఆవరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్, యూనియన్ , సి ఐ టి యు , గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు బోళ్ల, రాములు, బూర యాక లక్ష్మి, ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చి కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కులను కాలరాస్తున్నది. కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తూ 12, గంటల పని దినాన్ని అమలు చేసి శ్రమ దోపిడికి గురి చేస్తుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానం కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పినా కూడా వాటిని అమలు చేయక కార్మికులపై అనేక భారా లు మోపుతున్నారని,ప్రజా ,కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 2024న జరిగే దేశవ్యాప్త, గ్రామీణ బందును జయప్రదం చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇద్దమ్మా,యాకమ్మ,సోమక్క, పార్వతమ్మ,సుగుణ, ఎల్లమ్మ, దేవేంద్ర,ఉమా,ఎల్లయ్య, చెన్నయ్య, వీరమల్లు, పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాల యాజమాన్యానికి రూ.3 వేల జరిమానా...!

## పంట కాలువలోకి మలమూత్ర విసర్జన వ్యర్థాలను వదలకూడదని హెచ్చరిక

## మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు

## 'సూర్య' కథనానికి స్పందన




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ యాజమాన్యానికి రూ.3 వేల జరిమానాను విధించినట్లు చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు తెలిపారు. మంగళవారం సూర్య దినపత్రికలో 'పారిశుధ్యం పై పట్టింపేది... పంట కాలువలోకి మలమూత్ర విసర్జన వ్యర్థాలను వదులుతున్న వైనం..సిద్ధార్థ పాఠశాల పై అధికారులకు అంత మమకారం ఎందుకో'.. అని వచ్చిన కథనానికి మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు వెంటనే స్పందించారు. మంగళవారం ఉదయం పాఠశాలకు చేరుకొని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. సిద్ధార్థ గురుకుల హైస్కూల్ యాజమాన్యం వారు హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల మల మూత్ర విసర్జన వ్యర్థాలను పాఠశాల పక్కనే ఉన్న పంట కాలువలోకి పైపుల ద్వారా వదులుతున్నట్లు గుర్తించారు. పంట కాలువలోకి మలమూత్ర విసర్జన వ్యర్థాలను వదలకూడదని హెచ్చరించారు. అలాగే పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని వెంటనే పరిసరాలను, పంట కాలువను పరిశుభ్రం చేయించాలని పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డికి సూచించారు. దుర్గంధం వెదజల్లకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్, జిపి సిబ్బంది సాంబయ్య, సురేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డలో ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

## మూడు గంటలకుపైగా కొనసాగిన కార్యక్రమం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ మహదేవపూర్, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్: మేడిగడ్డలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ప్రశాంతంగా ముగిసింది మంగళవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, దన సరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు ఎమ్మెల్యేల బృందం హైదరాబాద్ నుండి బస్సుల్లో నేరుగా మేడిగడ్డకు చేరుకున్నారు. మధ్యాహ్నం3.40 నిమిషాలకు మంత్రుల బృందం మేడిగడ్డకు చేరుకొని నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ లో కుంగిన పిల్లర్లను పరిశీలించారు. అనంతరం మేడిగడ్డ ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మొదట ఇరిగేషన్, విజిలెన్స్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. సుమారు మూడు గంటలకు పైగా సమావేశం కొనసాగింది.



మేడిగడ్డ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి



మేడిగడ్డ పిల్లర్ పగుళ్ళు





నేషనల్ మీడియా మిత్రులకు అభివాదం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి



మేడిగడ్డ వద్ద ఎంఐఎం ఎమ్మెల్యేలతో సిఎం



కుంగిన పిల్లర్ వద్ద పోలీసుల పహారా

## మేడిగడ్డకు సిఎం రాకతో అధికారుల హడావుడి

మేడిగడ్డ బ్యారేజి వద్దకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యే లు మధ్యాన్నం 3గంటల 30 నిముషాలకు మేడిగడ్డకు చేరుకున్నారు,ఈ నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తో పాటు పలు శాఖల అధికారుల సందడి నెలకొంది,మంగళవారం హైదరాబాద్ నుండి రోడ్డు మార్గాన ప్రత్యేక బస్సులో సిఎం తో పాటు మంత్రులు. ఎమ్మెల్యేబయలుదేరారు. నేరుగా మేడిగడ్డ బ్యారేజి చేరుకొని మేడిగడ్డ బ్యారేజి లోని పిల్లర్లు కుంగిపోయిన ప్రదేశాన్ని గంట పాటు సందర్శించారు, ఈ సందర్భంగా మేడిగడ్డ పరిసర ప్రాంతం పోలీసుల అధికారుల కనుసన్నుల్లో వుంది, కుంగిన పిల్లర్ల సందర్శన అనంతరం మేడిగడ్డ వ్యూ పాయింట్ వద్దకు చేరుకొని మేడిగడ్డ నిర్మాణ లోపాలను ఎత్తిచూపుతూ అక్కడే పవర్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు ఎమ్మెల్యే లు మీడియా ముందు ప్రదర్శించారు.అనంతరం పాత్రికేయుల ఇష్టా గోష్టి లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



మేడిగడ్డ వద్ద అధికారుల హడావుడి

# దేశంలో ఇంత పెద్ద కుంభకోణం ఇంకోటి లేదు

### ప్రతీ పనులపై విచారణ

### కెసిఆర్ దోచుకోవడానికే మేడిగడ్డ

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి /మహాదేవపూర్. ఫిబ్రవరి 13,: కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగినంత భారీ కుంభకోణం భారత్ దేశ చరిత్రలో మరోటి జరగలేదని ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోచుకోవడానికే కెసిఆర్ అన్నీ తానై మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించారని ఉత్తం ఉన్నారు,లక్షలు ఖర్చుపెట్టిన లక్ష ఎకరాల కూడా నీరు అందించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టులో ఏ మేరకు అవినీతికి పాల్పడ్డారో అర్థమవుతుందన్నారు.ప్రాజెక్టు 94 వేల కోట్ల ఖర్చుతో నిర్మించిన 90 వేల ఎకరాలకు నీళ్ళిచారని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం కొరకు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రాజక్ట్ కట్టారని 38 వేల కోట్ల ప్రాజెక్ట్ ను రీ డిజైన్ పేరుతో 94 వేల కోట్ల పెంచిఖర్చు పెట్టారన్నారు. ప్రాజెక్టు పూర్తి కాకున్నా పూర్తి చేసున్నట్లు చెప్పారని ఇంకా 30 వేల కోట్లు కర్చు చేస్తే ఈ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని పేరోన్నారు.బ్యారేజ్ కట్టి నీటిని నిల్వ చేసి ఎన్నికల ముందు పబ్లిసిటీ చేసుకున్నారు.ప్రస్తుతం మేడిగడ్డ కుంగుబాటు అనంతరం ఏ ఒక్కనాడు కెసిఆర్ మాట్లాడలేదని ఆరోపించారు. ప్రాజెక్టు ల్లో నీటి నిలువ చేస్తే భారీ ప్రమాదం జరిగేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన కుంభకోణం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.మేడిగడ్డ బ్యారేజి ఫెయిల్యూర్ అని నేష్నల్ డ్యాం సేఫ్టీ అధికారులు ముందే చెప్పారని ఉత్తమ్ పేర్కొన్నారు. మేడిగడ్డ పై పూర్తి అధ్యయనం చేసిన తర్వాత ఎక్స్పర్ట్ తో పూర్తీ సమాచారం తో డ్యాం సేఫ్టీ అధికారుల సూచనల తో ముందుకు పోతామని తెలిపారు. 94 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృదా చేసి నామ మాత్రపు కొత్త ఆయకట్టు తయారు చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.



# ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన సిపి, కలెక్టర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలనకై కాళేశ్వరంకు మంగళవారం బయలు దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ మధ్యంలోని ఎన్ఎస్ ఆర్ హోటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్లు మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కలు అం దచేశారు.



## గంజాయి సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు

### విలేకరుల సమావేశంలో టౌన్ సీఐ రమణమూర్తి




నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట ప్రాం తంలో జంజాయి సేవించిన, విక్రయించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ రమణమూర్తి హెచ్చరిం చారు .మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై రాజుతో కలిసి టౌన్ సీఐ రమ ణ మూర్తి మాట్లాడుతూ రోజు రోజుకు యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని దీంతో వారి బంగారు భవిష్యత్ పాడుచేసుకుంటున్నారని తెలిపారు.యువతకు,విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.పిల్లల రోజువారీ పనుల పట్ల నిత్యం చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు దీనికి ప్రజలు సహకరించాలని,నేరాల నియంత్రణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. సీసీ కెమెరాలు నిర్వహణ,వాటి పని విధానాలను పూర్తి స్థాయిలో సమీక్షిస్తామని తెలిపారు. నర్సంపేటలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాలు,నేరాల నియంత్రణ పట్ల సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా టౌన్ సీఐ రమణమూర్తి ప్రజలను కోరారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



కమలాపూర్, ఫిబ్రవరి 13, సూర్య న్యూస్ : కమలాపూర్ మండల కేంద్రంలో మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . అధ్యక్షులుగా పాస్టర్. సిహెచ్ చందు ప్రసాద్ కార్యదర్శిగా పాస్టర్ మరుపట్ల అబ్రహం, ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎన్ . కిష్టఫర్ , సహాయక కార్యదర్శిగా ఈ పరంజ్యోతి , కోశాధికారిగా పాస్టర్. ఎ కార్తిక్ , సహాయక కోశాధికారిగా బి. అభిషేక్ , ముఖ్య సలహాదారులుగా రెవ. జన్ను రవి బాబు , కమిటీ సభ్యులుగా పాస్టర్ రంజిత్, పాస్టర్ దినేష్ పాస్టర్ జాషువా, పాస్టర్ జీవరత్నం, పాస్టర్ బి రవీందర్ లు ఎన్నికైనారు. అనంతరం కార్యదర్శి మరుపట్ల అబ్రహం మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ దైవ సేవకుల క్షేమ అభివృద్ధి కొరకై కృషి చేస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.



## సంతు సద్గురు సేవాలాల్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులు భూక్య దేవీలాల్, ఉపాధ్యక్షులు బానోత్ నాగేష్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్

నర్సింహులపేట ఫిబ్రవరి 13 సూర్యా మేజర్ న్యూస్. సంత్ సద్గురు సేవాలాల్ నూతన కమిటీ ఎన్నిక. అధ్యక్షులు భూక్య దేవీలాల్, ఉపాధ్యక్షులు బానోత్ నాగేష్. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆవరణంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ దస్రు నాయక్ ఆధ్వర్యంలో సంతు సద్గురు సేవాలాల్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గూగులోత్ సిరి, బానోతు లక్ష్మణ్, అజ్మీర వీరు, బానోత్ లక్ష్మణ్, గూగులోత్ సురేష్, నేతావత్ రవి, గుగులోతు వీరన్న, అజ్మీర జోహార్ లాల్, జాటోత్ సంతోష్, అజ్మీర రమేష్, అజ్మీర రాజేష్, బానోత్ సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం అసెంబ్లీలో ఫిబ్రవరి 15 తారీకు ను సంతు సద్గురు సేవాలాల్ సెలవుదినంగా చట్టం చేసి ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## చలో నల్లగొండ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



దేవరుప్పుల ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య):మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ నదీ జలాలపైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్లగొండలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని 32 గ్రామపంచాయతీల నుండి బీఆర్ఎస్ మండల నాయకులు నల్గొండకు ప్రత్యేక వాహనాలలో భారీగా తరలి వెళ్ళారు. బహిరంగ సభ కు వెళ్ళిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ తీగల అధ్యక్షులు దయాకర్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, కార్యదర్శి చింత రవి, కొల్లూరి సోమయ్య, సుడిగెల హనుమంతు, అనంతోజు కృష్ణమూర్తి, వంగ అర్జున్, ఉసిపెల్లి కొండాజీ, తీగల సత్తయ్య, శీల తిరుమలేష్, గండిపల్లి యాకయ్య, తాటిపెల్లి మహేష్, బస్వ వెంకన్న, పులిగిల్ల సుధాకర్, మైదం జోగేశ్వర్, ఎడమ నర్సిరెడ్డి రెడ్డి, చిలుకాని రాజు, వర్రె మధు, తీగల సత్యనారాయణ, ఎల్లబోయిన గిరి యాదవ్ గేమా నాయక్, దేవా నాయక్, ఆనంద్, లాలు, రవి, రమేష్, శ్రీను, ఎల్లేష్, సంతోష్, ఎర్రయ్య, ఆగేష్, నరసింహస్వామి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ చెన్నకేశవులుకు శుభాకాంక్షలు



దేవరుప్పుల ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన నక్కల చెన్నకేశవులు ను మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలపవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, యూత్ నాయకులు చింత నరేష్, చెవిటి కమలాకర్, చింత శ్రీకాంత్, ఉప్పుల విజయ్, ఉప్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం ఐటీడీఏ పీవో అంకిత్ బదిలీ

### కొత్త పివోగా చిత్ర మిశ్రా

ఏటూరునాగారం, ఫిబ్రవరి 13,( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం ఐటీడీఏ పీవో,అంకిత్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీచేశారు. పీవో అంకిత్ నిజామాబాద్ అడిషనల్ కలెక్టరేట్ గా,బదిలీ కాగా అయన



నూతన పిఓ. చిత్ర మిశ్రా



నూతన పిఓ. చిత్ర

స్తానంలో ,నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ గా ఉన్న,చిత్ర మిశ్రా ను ఏటూరునాగారం పీవో గా,నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మేడారం జాతర 9 రోజులే ఉండగా,పీవో బదిలీ కావడం పై,సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## ముమ్మరంగా గృహజ్యోతి సమాచారం సేకరణ



దేవరుప్పుల ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): గృహజ్యోతి పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు అందజేయాలని విద్యుత్ శాఖ ఏడి అనిల్ కుమార్, ఏఈ సుధాకర్ తెలిపారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఇంటింటికీ తిరిగి విద్యుత్ వినియోగదారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి ఇంటికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు వినియోగదారుల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించి తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు, రేషన్కార్డు, ఫోన్ నంబర్ వివరాలు తమ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ నెల 15వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఐ నవీద్, ఎల్ఎమ్ రాజు, జెఎల్ఎమ్ నాగరాజు, అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన నూతన సీఐలు



మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి13,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ టౌన్ సీఐ గా పెండ్యాల దేవేందర్, మహబూబాబాద్ రూరల్ సీఐ గా పి.శరవయ్య,తొర్రుర్ సిఐ గా టి.సంజీవ్ లు వారి వారి



కార్యాలయాల్లో మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిశి పులా బొకే అందజేశారు.



# అటవీశాఖ ఆధ్వర్యంలో లక్నవరంలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించిన అధికారులు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం చెరువు వద్ద మంగళవారం అటవీశాఖ ఆధ్వర్యంలో అధికారులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ములుగు ఎఫ్డిఓ ఎన్ జోగేందర్, ఎఫ్ఆర్వో మాధవి శీతల్ లతో పాటు స్థానిక సెక్షన్, బీట్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ జోగేందర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణ ముప్పు ఏర్పడి మానవ మనుగడపకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. ములుగు జిల్లాలో అత్యంత సుందరమైన ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయని, విధి నిర్వహణలో తాము ఇక్కడికెక్కడికో బదిలీపై వెళ్తున్న స్థానికులు మాత్రం ఇక్కడే ఉంటారు కనుక పూర్తి అవగాహనతో ప్లాస్టిక్ ను దూరం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ప్లాస్టిక్లు తీసుకురావడం మానివేయాలని, అద్భుతమైన ప్రాంతాలను భావితరాలకు అందించాలంటే ప్లాస్టిక్కు నియంత్రించడంతోపాటు పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్, సెక్షన్ ఆఫీసర్ సుజాత, బీట్ అధికారులు దీప్ లాల్, అర్జున్ పలువురు పాల్గొన్నారు







# మూగ జీవాల ఆకలిని తీర్చి మానవత్వాన్ని

### చాటుకున్న - సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 13,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ సమీపంలోని ఉదయం ఆఫీసు వెళుతున్న సమయంలో మంగళవారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఆహారం దొరకక ఉన్న మూగ జీవాల వేదనను చూసి ఆకలితో అలమటిస్తున్న వానరాలకు అరటి పండ్లను తెప్పించి స్వయంగా వానరాలకు అందించారు.మూగ జీవాల ఆకలిని తీర్చడంఎంతో ఆనందంగా ఉందని,మనుషులకు ఆకలి వేస్తే అడుగుతారని,కానీ నోరు లేని మూగ జీవాలు అడగలేవని,మనమే అర్థం చేసుకొని వాటికి ఆహారాన్ని అందించాలని, ప్రకృతి వైరీత్యాలతో చెట్లు లేక కోతులు, పక్షులు ఆహారం దొరకక విలవిలలాడుతున్నాయని,ఆకలితో అలమటిస్తూ రోడ్లపై తిరుగుతున్న మూగ జీవాల ఆకలిని తీర్చి మానవత్వం చాటుకోవాలని తస్లీమా కోరారు.




## మున్సిపాలిటీ బడ్జెట్ పై కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 13,మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ బడ్జెట్ ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ ప్రసన్న రాణి 2024-2025 సంవత్సరంనకు సంబంధించిన సవరించిన 2023-2024 సంవత్సరం బడ్జెట్ ఆదాయం 8037.05 లక్షలకు మరియు 2024-2025 సంవత్సరంనకు గాను బడ్జెట్ అంచనా ఆదాయం 3424.63 లక్షలకు మరియు సవరించిన 2023-2024 సంవత్సరం బడ్జెట్ వ్యయం 7967.43 లక్షలు మరియు 2024-2025 సంవత్సరంనకు బడ్జెట్ అంచనా వ్యయం 3141.28 లక్షలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్,డిఈ ఉపేందర, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్,వెన్నం లక్ష్మా రెడ్డి, సూర్నపు సోమయ్య,అజయ్ సారధ,వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతర

# సమ్మక్క సారక్క జాతర

**ములుగులో సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేస్తాం**

**శ్రీ రుద్రేశ్వర స్వామి వారి వేయి స్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తి**

**రామప్ప దేవాలయాన్ని 60 కోట్ల తో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నాం**

**కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**వేయి స్తంభాల గుడి మండపం పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**





హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతర సమ్మక్క సారక్క జాతర అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం వేయి స్తంభాల గుడి మండపం పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ హనుమకొండ లోని కాకతీయుల కాలం నాటి శ్రీ రుద్రేశ్వర స్వామి వారి వేయి స్తంబాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తి అయినట్లు చెప్పారు. కొన్ని స్తంభాలను కొత్తగా నిర్మించడం జరిగిందని, ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తామన్నారు. తెలంగాణ లో రామప్ప దేవాలయాన్ని రూ. 60 కోట్లతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.. దేవాలయంలో ధ్వంసమైన అర్కియాలజీ ద్వారా ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవుతుందని, వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్లు , బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందిం చామన్నారు. ము లుగులో సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందని , త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభం చేయనున్నారని చెప్పారు. తాత్కాలికంగా విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించి ఈ సంవత్సరం కోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు. సమ్మక్క సారక్క జాతరలో ట్రైబల్ కు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున సమ్మక్క సారక్క జాతరలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట బిజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజేపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నేడు మేడారంలో మండ మేలిగే పండుగ

తాడ్వాయి ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మల మహా జాతర ముందు సంప్రదాయ పద్ధతిలో జరుపుకునే మండమేలిగే పండుగ నేడు అంగరంగ వైభవంగా జరగనుంది.మహా జాతరకు రెండు వారాల ముందు జరిపే గుడి మెలిగే పండుగ అనంతరం మహా జాతరకు వారం ముందు జరిగే పండుగ మండ మెలిగే పండుగ ఈ పండుగతో జాతరకు అంకురార్పణ జరగనుంది.ఈనెల 21 నుండి 24 వరకు మా జాతర జరుగనున్న నేపథ్యంలో మండ మెలిగే పండుగ జరుపుతారు మహా జాతరకు ముందు జరపడం ఆనవాయితీగా వస్తుంది.మండ మెలిగే పండుగ కోసం వనదేవతల గద్దెలను పూజారుల కుటుంబాలు అందుకు తగిన ఏర్పాట్లను ముందే సిద్ధం చేశారు. మేడారం లోని సమ్మక్క గుడి కన్నేపల్లిలోని సార్లమ్మ గుడి తో పాటు ఏటూర్ నాగరం మండలం కొండాయిలోని గోవిందరాజుల గుడి మహబూబాద్ జిల్లా గంగారం మండలం పునుగొండ్ల లోని గోవిందరాజుల గుడి ఆలయాలను పూజ సామాగ్రిని శుద్ధి చేసి పూజలు నిర్వహిస్తారు. మండ మేలిగే పండుగతో మొదటి రోజు నేడు బుధవారం వనదేవతల ఆలయాలు శుద్ధిచేసి పసుపు, కుంకుమతో రంగురంగుల ముగ్గులు వేసి ఆలయాలను అలంకరిస్తారు. బుధవారం ఉదయం మేడారంలోని గ్రామదేవతలైన బొడ్రాయి ఎర్రమ్మ పోచమ్మ పోతురాజులకు





ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గ్రామ రక్షణ కోసం మేడారం గ్రామంకు ఇరువైపులా బూరుగు చెట్టును ధ్వజ స్తంబాలు ద్వారా బంధనాలుగా నిలిపి కోడి పిల్ల మామిడాకు తోరణాలతో కడతారు. దీంతో బుధవారం రాత్రి పూజారులు జాగారం చేస్తారు. దీంతో మండ మేలిగే పండుగ మొదలవుతుంది.ఈరోజు నుండి భక్తులు లక్షలాదిగా తరలివచ్చి వనదేవతలను దర్శించుకుంటారు.మహా జాతర ఇంకా వారం రోజులు ఉండగానే లక్షలాదిగా భక్తులు వస్తున్నారు.దీంతో మేడారం, జంపన్నవాగు, రెడ్డిగూడెం, ఊరటం, కొత్తూరు, కన్నెపల్లి తదితర ప్రాంతాల సందడిగా మారాయి భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. కొంతమంది మహిళలు పూనకాలతో ఊగిపోతున్నారు. జంపన్న వాగు వద్ద నిర్మించిన బ్యాటరి అప్ ట్యాప్ వద్ద పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు ఉన్నవారు తలనీలాలు సమర్పిస్తున్నారు. బంగారం బెల్లం కోళ్లను అమ్మవార్లకు మొక్కు చెల్లించుకుని కుటుంబ సభ్యులతో బంధువులతో విందు భోజనాలు ఆరగిస్తున్నారు. సమ్మక్క, సారలమ్మ,గోవిందరాజులు, పగిడిద్దరాజులు గద్దెల వద్ద తోపాటు గద్దల ప్రాంగణంలో హుండీ లను ఏర్పాటు చేశారు. మండమేలిగే పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఎండోమెంట్ వైద్య ఆరోగ్యశాఖ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర విభాగల అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



## వరంగల్ మహానగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు కేటాయించాలి

**వరంగల్ పార్లమెంట్ ఆస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్**

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 13, సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ జిల్లా కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలనీ, ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పట్టణాభివృద్ధి లక్ష్యాలను త్వరలోనే నేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించి రాష్ట్రం పట్ల నిబద్ధతను నిరూపించుకోవాలని వరంగల్ , కూడా అభివృద్ధి కొరకై 1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వేయి స్తంభాల గుడి వద్ద ₹సెయింట్ పాల్స్ స్కూల్స్ అధినేత,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్,వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బంక సరళ,మాజీ గ్రంధాలయ చైర్మన్ అజిజ్ ఖాన్, ఇ. వి శ్రీనివాస్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## స్వామివారిని దర్శించుకున్న పోలీస్ అధికారులు



మహాదేవపూర్, ఫిబ్రవరి 13. మేజర్ న్యూస్ సూర్య, పవిత్ర పుణ్యక్షేత్ర మైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్.రాచకొండ సి పి తరుణ్ జోషి లు దర్శించుకున్నారు, మంగళవారం నాడు వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే వారిని ఆలయ అర్చకులు స్వాగతం పలుకి ఆలయంలోకి ఆహ్వానించారు, ఆలయంలో స్వామివారిని ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు, అనంతరం వారికి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, పోలీసులు వున్నారు,

## నల్గొండ బి. ఆర్. ఎస్. మీటింగుకు తొర్రూర్ నాయక గణం




తొర్రూర్ ప్రతినిధి. ఫిబ్రవరి .13 మేజర్ న్యూస్ (సూర్య): నల్గొండ పట్టణంలో బి.ఆర్ ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో మాజీ. సి.యం.కేసీఆర్ తలపెట్టిన నదీ జలాలపై కేంద్ర పెత్తనం వద్దని దానివల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు తెలిపే విధంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినారు కే.సి.ఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి, ఎర్రబెల్లి .దయాకర్ రావు గారి ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ అధ్యక్షులు రామిని. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి. రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు .సురేందర్ రెడ్డి బిజ్జాల. అనిల్ కుమార్ చకిలేల. మణిరాజ్ తూర్పాటి. రవి జై సింగ్ నాయక్, మంగళపల్లి .ఆశాలు, రాయిశెట్టి .వెంకన్న మరియు ముఖ్య నాయకులు తరలి వెళ్లారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



గణపురం ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులు భూక్య రాజు నాయక్ అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈర్ల చిన్న ఉపాధ్యక్షులుగా మొర్రి నాగరాజు ప్రధాన కార్యదర్శిగా బండారు నాగరాజు కార్యదర్శిగా మంగ గోపాల్ సహాయ కార్యదర్శి భూక్య హరిలాల్ కోశాధికారి రాసపల్లి కుమార్ ప్రచార కార్యదర్శి మేకల ఓంకార్ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా భూక్య రాజు కుమార్ ప్రధాన కార్యదర్శిగా పారానందుల సిద్దు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు అంబేద్కర్ వాదులు అక్క పెళ్లి సదానందం కొడాలి సాంబయ్య జీడి రాజకుమార్ పసుల భాస్కర్ పారణందుల కుమార్ మేకల సాంబయ్య వావిలాల మొగిలి పూజారి సాంబయ్య లు పాల్గొన్నారు.

## చైల్డ్ రైట్స్ హెల్ప్‌లైన్‌ను నెంబర్‌ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి



పర్వతగిరి (ఫిబ్రవరి 13) సూర్య న్యూస్: ప్రభుత్వం బాలికల కోసం ఏర్పాటుచేసిన చైల్డ్ రైట్స్ హెల్ప్ లైన్ నెంబర్లను అవాం ఛనీయ సంఘటనలు జరిగినప్పుడు ఉపయోగించు కోవాలని మహి ళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి సూచించారు. పర్వతగిరి మండల లోని గుంటూరు పల్లి జెడ్పిహెచ్ఎస్‌లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల కు లింగ వివక్షత బాలికల సెక్స్ రేషియో లింగ సమానత్వం చైల్ మ్యారేజ్ యాక్ట్ మరియు చైల్ రైట్స్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098 181 100 అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో.హెడ్మాస్టర్లు శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

### సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహన్

దేవరుప్పుల ఫిబ్రవరి 13 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కోలుకొండ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం సేవలాల్ విద్యార్థి సేన తరపున పరీక్ష ప్యాడ్ లు అందజేయడం జరిగింది. విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి అనిల్ చౌహన్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి భారతదేశంలోని గిరిజనుల చేత భగవద్ ఈ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక క్రాంతి వీరుడు గా పూజించబడుతున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదినోత్సవాన్ని గత 23 సంవత్సరాలుగా యావత్ భారతదేశంలోనే గాక ప్రపంచ నలుమూలల నుండి వేలాది భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రమైన సేవాఘడ్ ను దర్శించి పునీతులవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందం అనిల్ బికోజి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మండల నాయకులు



పర్వతగిరి (ఫిబ్రవరి 13 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని గార్డెన్ లో జరిగిన దౌలత్ నగర్ నివాసి(ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి) తోటకూర కార్తీక్ గౌడ్ వివాహ రిషెప్షన్ కు జిల్లా పరిషత్ కో ఆప్టర్ సభ్యుడు ఎండి సర్వర్ మండల బీఆరె అద్యక్షులు రంగు కుమార్, పర్వతగిరి మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్,మండల గౌడ సంఘం నాయకులు వీరస్వామి తో కలిసి వధూవరుల ను ఆశీర్వదించారు

# పేదల పోరాట నాయకుడు అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్

### ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి

### ద్వితీయ వర్ధంతి కరపత్రాల ఆవిష్కరణ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పేదల పక్షాన ఇండ్లు, ఇళ్ల స్థలాలు కనీస వసతుల సదుపాయాల కోసం నిరంతరం ప్రతిపించిన నాయకుడు ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కరపత్రాలను జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, మండల కార్యదర్శి జన్ను రమేష్ లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నీతి నిజాయితీ విలువలతో పేదల పక్షాన పోరాడిన ప్రతి ఒక్కరూ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అలాంటి మహనీయుడే కామ్రేడ్ తాండ్ర కుమార్ అని అన్నారు. హైదరాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో గుడిసెలు పోరాటాలు చేసి వేలాది మందికి ఆశ్రయం కల్పించి అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు నేత అని సామాజిక వర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి



చేశారన్నారు. అలాంటి మహనీయుని ద్వితీయ వర్ధంతి ఈనెల 14న మియాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బిచ్యా నాయక్, సాంబయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# నిజాల నిగ్గు తేలుస్తాం

**కాలేశ్వరంలో వెలుగు చూస్తున్న అవినీతి బాగోతం**

**పూర్తి విచారణ జరిపి తప్పు చేసిన వారిని శిక్షిస్తాం... మేడిగడ్డలో సర్కారు రణ గర్జన**

**కాళేశ్వరం గొప్పతనం చెబుతాం రండి కేసీఆర్ అంటూ ఎద్దేవా**

**మేడిగడ్డకు రేవంత్ రెడ్డి బృందం... రాకతో కదలిక**

**కుంగిన చోట అనువణువు పరిశీలించిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, సిపిఐ మజ్లిస్ నేతలు**



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి/ మహదేవపూర్ ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మంగళవారం మేడిగడ్డ సందర్శన తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ గా మారింది . మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుండి నాలుగు బస్సుల్లో మేడిగడ్డకు చేరుకున్నారు. ఈ పర్యటనకు బీఆర్ఎస్, బిజెపి సభ్యులు దూరంగా ఉన్నారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో నీటిపారుదల శాఖ పని తీరు, ప్రాజెక్టుల నిర్మాణం, నిర్ణయాలు, నిర్లక్ష్యం, అవకతవకలు వంటి అన్ని అంశాలను శాసనసభలో చేర్చించేలా త్వరలో శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు వీలుగా మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన చోటును, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల స్థితిగతులను స్వయంగా చూసి తెలుసుకునేందుకు వీలుగా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులందరూ మేడిగడ్డ సందర్శనకు రావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, మరో సీనియర్ మాజీ మంత్రి కడియం శ్రీహరి తప్పనిసరిగా ఈ సందర్శనకు వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచంలోనే అద్భుతంగా తీర్చిదిద్దిన తీరును సభ్యులకు తెలియజేయాలని కోరారు. హరీష్ రావును ఉద్దేశించి కాళేశ్వరరావు అంటూ వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కోసం ప్రత్యేకంగా బేగంపేట ఎయిర్ పోర్ట్ లో హెలికాప్టర్ ను ప్రభుత్వం సిద్ధంగా ఉంచిందని తెలిపారు.రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేందుకు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 2008 లో నాటి ప్రభుత్వం 38 వేల 500 కోట్ల రూపాయిలతో టెండర్లు పిలిచినట్లు, అయితే గత ప్రభుత్వం రీడిజైన్ పేరుతో లక్షా 47 వేల కోట్ల రూపాయిలకు అంచనా వ్యయాన్ని పెంచిందనీ ఆరోపించారు. కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు మేడిగడ్డ నిర్మాణ లోపాలతో కుంగినట్లు చెబుతూ ఉంటే, గత ప్రభుత్వం ఇసుక కదిలి బ్యారేజ్ కుంగిందని చెప్పినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.కుంగిన బ్యారేజిని ఎవరూ చూడకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారనీ, కొందరు అధికారులు ఫైళ్ళు మాయంచేసినట్లు కథనాలు వెలువడిన నేపథ్యంలో నిజానిజాలను స్వయంగా చూసి శాసనసభ్యులు తెలుసుకునేందుకు మేడిగడ్డ బ్యారేజి సందర్శనను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వాస్తవాలు రాష్ట్ర ప్రజలకు తెలిసి తీరాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాగా, మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు శాసనసభ్యులు వెళ్ళేందుకు వీలుగా స్పీకర్ గడ్డం ప్రసాద కుమార్ సభను బుధవారం నాటికి వాయిదా వేశారు.

## మేడిగడ్డ వద్ద సందడి

నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వరరావు, డి .శ్రీధర్ బాబు, సీతక్క తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున రావడంతో కుంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద సందడి నెలకొంది. వాస్తవానికి ఈ ఘటన జరిగిన అనంతరం మేడిగడ్డ వద్ద బ్యారేజ్ పై రాకపోకలను అధికార యంత్రాంగం నిషేధించింది. కానీ ముఖ్యమంత్రి వస్తున్నందువల్ల ఒక్కరోజు కోసం నిబంధనలను సడలించారు. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. కెసిఆర్ ప్రభుత్వ డొల్లతనాన్ని నిలదీశారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన కాలేశ్వరం ఘటనపై అసలు నిజాలను విచారణ ద్వారా వెలికి తీస్తామని కూడా స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలతో పాటు మజ్లిస్, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కూడా పెద్ద ఎత్తున మేడిగడ్డకు వచ్చిన వారిలో ఉన్నారు.

# సిద్ధార్థలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించడం జరిగింది. డీఈఓగా గుగులోతు చిత్రజ, ఎంఈఓగా బానోతు సుమన్, పాఠశాల చైర్మన్ గా గొడుగు స్నేహిత, ప్రిన్సిపాల్ గా కుండె అఖిల్, వైస్ ప్రిన్సిపల్ గా జాటోతు అంజలి, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యాబోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, వల్ల వేణు, మేడి రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, దామెర గణేష్ , వైనాల రాజు, పొన్నం రమేష్, వేమ కిషన్, ఆరె రాజు, వీరాచారి, నవీన్, బాలరాజు, వెంకటేశ్వర్లు, కుమార్, శ్రీనివాస్, కోటేశ్వర్, చేరాలు, సృజన, కవిత, పద్మ, రోజా, స్వప్న, దివ్యజ్యోతి, స్రవంతి, రోజా రాణి, శైలజ, సునీత, సంధ్య, మౌనిక, రజిత, శ్రావణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నియంత్రించాలి

## కమిషనర్ పి.సరస్వతి




తొర్రూర్ ప్రతినిధి . ఫిబ్రవరి .13 మేజర్ న్యూస్. తొర్రూర్ (సూ ర్య.): సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్కు నియంత్రిం చాలని మున్సిపల్ కమిషనర్ ఈ సరస్వతి అన్నారు మున్సిపల్ కార్యాల యంలో ఆమె మాట్లాడు తూ భావితరాలకు నివాసయోగ్యమైన ఆరోగ్య మైన పరిసరాలను అం దించేందుకు కృషి చేయా లని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు గాలి ,నీరు, కలుసిత మవుతాయని వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలని అన్నారు ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ ,ను ఆన్లైన్, ద్వారా చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించగలరని అన్నారు ప్రతి ఒక్కరు తడి, పొడి ,చెత్తను ,వేరుచేసి మున్సిపల్, సిబ్బంది ,బండికి అందించాలన్నారు.

# సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశం




### జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి

### జిల్లా స్థాయి 17వ గోనె మల్లయ్య మెమోరియల్ టాలెంట్ టెస్ట్

నర్సంపేట: మేజర్ న్యూస్ (సూర్య ): నేటి ఆధునిక సమాజంలో సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశం అని జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి అన్నారు.17వ గోనె మల్లయ్య మెమోరియల్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నర్సంపేట మండలంలోని లక్నపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమ నిర్వాహకుడు గోనే ప్రతాప్ అధ్వర్యంలో చేపట్టారు.17వ గోనె మల్లయ్య మెమోరియల్ టాలెంట్ టెస్ట్ నేపథ్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిఈఓ చేతుల మీదుగా చెన్నారావుపేట మండలం సూరిపెల్లి పాఠశాల విద్యార్థి చల్లా యశ్వంత్ మొదటి స్థానంలో నిలువగా గోల్ మెడల్ సాధించి రూ. 6 వేల నగదు,మేమొంటో అందుకున్నాడు.అలాగే వరంగల్ పట్టణంలోని నరేంద్ర నగర్ జిహెచ్ఎస్ విద్యార్థి సురేందర్ రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించి రూ. 4 వేల నగదు మెమెంటో చేజిక్కించుకున్నాడు.కాగా అదే వరంగల్ పట్టణంలోని నరేంద్ర నగర్ జిహెచ్ఎస్ విద్యార్థిని వి.మనస్విని మూడవ స్థానంలో నిలిచి రూ. 2 వేల నగదుతో పాటు మెమెంటోను డీఈఓ చేతుల మీదుగా తీసుకున్నది.లక్నపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి అధ్యక్షతన జరిగిన బహుమతి మహోత్సవ కార్యక్రమంలో డిఈఓ వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ అనేది వారి ప్రతిభను గుర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతీ విద్యార్థి మహోన్నత ఆలోచన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

నిత్యం సమాజంలో జరిగే సంఘటనల పట్ల మంచి విషయాలను మాత్రమే గ్రహిస్తూ చెడును ద్వేషించాలని తెలిపారు.ఇలాంటి అవకాశాన్ని ప్రతీ ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి డిసిఈబి సెక్రెటరీ జి కృష్ణమూర్తి,గోనె ఉమాదేవి ,పాఠశాల ఉపాధ్యాయులు కొమురయ్య,అర్చన, సారంగపాణి,భవాని ,వివిధ ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు,దుగ్గొండి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోర్నాల రమేష్. పాల్గొన్నారు.

## క్యాలండర్ అవిష్కరించిన టౌన్ సీఐ రమణమూర్తి



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): నేటిధాత్రి దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలండర్ ను నర్సంపేట ఆర్సీ ఇంఛార్జి కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి పోలీస్ స్టేషన్ లో స్థానిక జర్నలిస్టులతో కలిసి అవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే స్వేచ్ఛ జర్నలిజానికి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కుండె సురేష్,మహాదేవుని జగదీశ్వర్,శీలం రమేష్,జూలూరి హరిప్రసాద్ గౌడ్, హింగే రాజు పాల్గొన్నారు.

## 16న జరిగే భారత్ బంద్‌కి ప్రతి ఒక్కరు సహకరించాలి

### సిఐటియు మండల కార్యదర్శి సైదులు



నెల్లికుదురు ఫిబ్రవరి 13మేజర్ న్యూస్(సూర్య): కేంద్రంలో బి జెపి పరిపాలిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్ర వరి 16న జరిగేభారత్ బంద్ కు ప్రతి ఒక్కరుసహకరించాలని సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలోతోట నరసయ్య అధ్యక్షతన జరిగినప్రజాసంఘాలసమావేశంలోముఖ్యఅతిథిగా ఇసం పల్లి సైదులు పాల్గొనివిలేకరులతో మాట్లాడుతూఅమాలి కూలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు కోడ్ చట్టాలనురద్దుచేసి,కనీస వేతనం 26,000 ప్రకటించాలని ,కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలనిఅన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,స్కీమ్ వర్కర్లను గుర్తించాలని, అంగన్వాడి ఆశ వివోల కనీసవేతనంఅమలు చేసి, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.కేంద్రం ద్వారాఅమలు పరుస్తున్నస్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.ఉపాధి హామీ పని దినాలుపెంచాలని,రోజువారి కూలీ 600 ఇవ్వాలనివ్య వసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, విద్యుత్ సవరణ బిల్లురద్దు చేయాలని ఈ నెల 16న జరిగే భారత్ బయప్రదం చేయాలనిప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల పుల్లయ్య, వెంకన్న ,రాంకోటి, శ్రీను, ఐలేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



నెల్లికుదురు ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని వస్త్రం తండాకిచెందినమాజీ సర్పంచ్ గుగులోతు జయమ్మ అనారోగ్యంతో మృతి చెందినవిషయం తెలుసుకొని మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు జయమ్మ భౌతిక కాయానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు.జయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంటకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మండల వర్కింగ్ అధ్యక్షులుకుమ్మరి కుంట్ల మౌనేందర్,కిసాన్ మండల అధ్యక్షులుసలుగు పూర్ణ చందర్,పార్వతమ్మ గూడెం మాజీఉన సర్పంచ్ ప్రవీణ్,తోట యాకన్న,వీరన్న గ్రామ పార్టీ అధ్యక్షులురమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి



చిట్యాల, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో ముద్రించాలని విముక్తి పార్టీ జిల్లా నాయకులు అంబాల అనిల్ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోని యూవతి యూవకులకు విద్యార్థులకు కులం, మతం, ప్రాంతం బేధం లేకుండా చదువుకునే హక్కులు కల్పించారు. అగ్రవర్ణాల పేద ప్రజల కోసం బహుజన పేద వర్గాల విద్యార్థులు చదువుకోవడం కోసం కళాశాల లను బడులను స్థాపించారని అన్నారు. భావి తరాలకు బాటలు వేసిన అంబేద్కర్ రాబోయే కాలంలో ప్రజలకు యూవతి యూవకులకు విద్యార్థులకు సమాజం లో ఉన్న ప్రజలకు అందరికి విషయలు తెలియాలి కాబట్టి వెంటనే అయన జీవిత చరిత్రను విద్యార్థులు చదువుకునే పాఠ్య పుస్తకాల్లో ప్రింటింగ్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం సాయి, కందికొండ నితిన్, మధుకర్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

### రేపు యాజమాన్యాలకు సమ్మె నోటీసులు... 15న బైక్ ర్యాలీలు

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ ఇబ్బందులు జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం ఏఐటిసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర అధ్యక్షతన మంగళవారం సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ (న్యూ(రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం,ఆఖిల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా సవరణలు చేసి 4 కోడులుగా మార్చారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె జయప్రదానికి రేపు అన్ని యజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని 15వ తారీఖున బైక్ ర్యాలీ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి (బి ఆర్ టీ యు అనుబంధం) కొల్లూరు లక్ష్మినారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, కందికొండ రాజు, భవనిర్మాణ సంఘం అధ్యక్షుడు రుద్రారావు పైడయ్య, ఏఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి ఎల్లన్ నాగులు తదితరులు పాల్గొన్నారు.